విశాలాంధ్ర గుంటూరు జిల్లా

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక కొత్తపేటలోని శ్రీ జలగం రామారావు మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల లోని పదవ తరగతి పరీక్ష కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పరీక్షలు జరుగుతున్న తీరును సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పరీక్షలు సజావుగా కొనసాగేలా విద్యాశాఖ అధికారులు పటిష్ట చర్యలు ప్రణాళిక ప్రకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో సోమవారం పరీక్షలకు 210 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా ముగ్గురు గైర్హాజరయ్యారని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఖుద్దూస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి పాల్గొన్నారు.

కేఎల్‌యూలో మాక్ పార్లమెంట్

విశాలాంధ్ర-తాడేపల్లి : భారత పార్లమెంటు వ్యవహారాలు, ప్రస్తుత రాజకీయాల గురించి విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని కెఎల్ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ విభాగాధిపతి డాక్టర్ వెంకటేశ్వర్ కుమార్ అన్నారు. సోమవారం ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు మాక్ పార్లమెంటు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజనీతి శాస్త్రంలోని ఆయా విభాగాల గురించి బీఏ ఐఏఎస్ విద్యార్థులకు వివరించారు. భారత పార్లమెంటును తలపించేలా విద్యార్థులు నిర్వహించిన మాక్ పార్లమెంటును తిలకించిన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సులర్ డాక్టర్.జి.పార్థసారధి వర్మ, ప్రొఫెసర్, వైస్ చాన్సులర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ కె.సుబ్బారావు, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, ఉప అధిపతి అనిల్ కుమార్ విద్యార్థులను అభినందించారు.

చంద్రబాబు, లోకేష్‌కు ఎమ్మెల్యే ఛాలెంజ్

విశాలాంధ్ర-తాడేపల్లి : తనపై చేసిన ఆరోపణలు 24 గంటల్లో నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాను.. నిరూపించ లేకపోతే మీరు రాజకీయాల నుండి తప్పుకుంటారా? అని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి చంద్రబాబు లోకేష్‌లకు సవాలు విసిరారు. యువగళం పాదయాత్రలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ధర్మవరంలో చెరువును ఆక్రమించుకుని ఫామ్ హౌస్ నిర్మించారని నారా లోకేష్ తీవ్ర ఆరోపణలు చేశారు. లోకేష్ వ్యాఖ్యలపై స్పందిస్తూ ఉండవల్లిలోని కరకట్ట వద్దగల చంద్రబాబు నివాస సమీపంలోకి చేరుకున్న కేతిరెడ్డి ఫేస్ బుక్ లైవ్‌లో చంద్రబాబు నివాసంను చూపిస్తూ ఇది అక్రమ కట్టడం కాదా అంటూ ప్రశ్నించారు. నేను రైతుల వద్ద భూములు కొనుగోలు చేసి నివాసం నిర్మించుకున్నా, చంద్రబాబులా రైతులను బెదిరించి నది వెంబడి భూములు లాక్కుని ఫామ్ హౌస్‌లు నిర్మించలేదా? అని ధ్వజమెత్తారు.

నేడు 'జాతీయ అవార్డుల' కార్యక్రమం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అమరావతి జాతీయ ఒలంపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4న ఉదయం 10.30 గంటలకు గుంటూరు తాలూకా ప్రాంగణంలో ఉన్న పెన్షనర్స్ భవన్‌లో 2022-23 సంవత్సరపు జాతీయ అవార్డుల ఫంక్షన్ కార్యక్రమం జరుగనుందని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు మేరుగు నాగార్జున, పార్లమెంట్ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించనున్నారు. గురుదేవోభవ అవార్డులను ఈ కార్యక్రమంలో ప్రధానం చేయనున్నట్లు చెప్పారు.

నా కుటుంబానికి ప్రాణ రక్షణ కల్పించండి : ఎస్పీకి వినతి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక పొన్నూరు రోడ్డులోని వపర్‌పేటలో 1990 నుండి 1999 వరకు పోరంబోకు స్థలములో నివాసం ఏర్పాటు చేసుకొని ఉన్నామని, అప్పుడు మున్సిపల్, రెవిన్యూ అధికారులు అక్కడి స్థలం ప్రభుత్వ అవసరాల నిమిత్తం తీసుకున్నారని, ఆక్రమిత నివాస స్థలములను 1999లో క్రమ బద్ధీకరణ కమిటీ వారు ఆమోదించారని, ఆ నేపథ్యంలో తమ పేర్లు నమోదు చేసుకున్నారు. అయితే స్థానిక కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయ కుడు ప్రవేశించి తన పేరుతో పాటు మరి కొంత మంది పేర్లు తొలగించారని అదేమని అడిగితే దౌర్జన్యం చేసి చంపుతామని బెదిరిస్తున్నారని జిల్లా ఎస్పీకి సోమవారం జరిగిన స్పందనలో గుమ్మా నాగేశ్వరరావు, మరి కొంతమంది వినతి పత్రం అందజేశారు. అధికారులకి ఫిర్యాదు చేసినప్పటికీ సరైన స్పందన లేకపోవడంతో న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించిగా అధికారులకు నోటీసులు జారీ చేసిందన్నారు. అధికారులు పిలిచి విచారిస్తుండగా ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది రెడ్డి జగన్మోహన్ రెడ్డి, మద్ది రెడ్డి చందు తనను కొట్టినట్టు చెప్పారు. రాజకీయంగా మాపై ఒత్తిడి తెస్తూ చంపుతామని బెదిరింపులకు దిగడం పట్ల తమకు భయాందోళనగా ఉందని తమకు న్యాయం చేయాలని ఎస్పీకి లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు.

పది విద్యార్థుల హడావిడి

విశాలాంధ్ర-తాడేపల్లి: సోమవారం పదో తరగతి పరీక్షలు మొదలు అయ్యాయి. ఇంటర్ పరీక్షల్లో చేతి గడి యారాలకు అను మతి ఇచ్చిన అధికా రులు పదో తరగతి పరీక్షలకు అనుమతి ఇవ్వక పోవడం, పరీక్ష గదుల్లో గడియా రాలు లేకపోవ డంతో విద్యార్థులు కొంత ఆందోళన చెందారు.

మోదీ పాలనకు చరమగీతం పాడుదాం: జంగాల

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మోదీ పాలనకు చరమగీతం పాడుదామని సీపీఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. మంగళగిరి శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ భవన్‌లో సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ ఏరియా కమిటీ సమావేశం సోమవారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ అన్నవరపు ప్రభాకర్ అధ్యక్షత వహించారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక నిరంకుశ పాలనపై సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఉమ్మడి ప్రణాళికను రూపొందించారన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్, మతోన్మాద అనుకూల, ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలనపై సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో ఉమ్మడిగా ప్రతి గ్రామంలోనూ పట్టణాల్లోనూ ప్రణాళికను రూపొందించడం జరిగిందని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14వ తేదీ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచార కార్యక్రమాలను 14వ తేదీ నుంచి 30వ తేదీ వరకు దేశంలో, రాష్ట్రంలో పట్టణాల్లో గ్రామాలలో ఇంటింటికి తిరిగి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక విధానాలు-అధిక ధరలు, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, జీఎస్టీతో భారాలు, మతోన్మాదం, పౌరసత్వం, ఢిల్లీలో దాడులు, మతమార్పిడిలు, మైనార్టీలపై, దళితులపై దాడులు, మనుధర్మ శాస్త్రం అవలంభిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే ఈ నెల 12వ తేదీన జరగనున్న అతి పెద్ద కార్మిక సంఘమైన ఏఐటీయూసీ జిల్లా మహాసభలు మంగళగిరిలో జరుగనున్నాయని, ఈ సభలలో ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మే నెలలో జరగనున్న ఏఐవైఎఫ్ సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేయాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ విడుదల చేసి ఉపాధ్యాయ ఉద్యోగాల్ని భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే వలి డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ వేణు గోపాల్ రెడ్డికి స్పందన కార్యక్రమంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వలి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నికల హామీగా మెగా డీఎస్సీ విడుదల చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాల్ని భర్తీ చేస్తానని చెప్పారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఆ హామీ నెరవేర్చలేదని అన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఎంతో కష్టపడి బీఈడీ, డీఎడ్‌లు చదివి వేలకు వేలు ఫీజులు కడుతూ కోచింగ్ సెంటర్లలో నిరుద్యోగులు కోచింగ్‌లు తీసుకుంటున్నారని అన్నారు. డీఎస్సీ లేకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. జిల్లా అధ్యక్షులు చైతన్య మాట్లాడుతూ చదువుకున్నా ఉద్యోగం లేకపోవడంతో పెద్ద వయస్సులో ఉన్న తల్లిదండ్రులకు భారమవుతున్నామనే ఆలోచనతో నిరుద్యోగులు మానసికంగా కృంగిపోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మెగా డీఎస్సీ విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చల్లా మరియదాసు, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి యస్వంత్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటమే శరణ్యం

విశాలాంధ్ర-గుంటూరు : జాతీయ బ్యాంకుల పురోభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యాలు అవలంబిస్తున్న సాచివేత విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమ పంథా అవలంభించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆల్ ఇండియా బ్యాంక్ రిటైరీస్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పి.వీరారెడ్డి అన్నారు. స్థానిక బ్రాడీపేట సీపీఎం కార్యాలయ సమావేశ మందిరంలో గుంటూరు డిస్ట్రిక్ట్ బ్యాంక్ రిటైరీస్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వీరారెడ్డి మాట్లాడుతూ ఆల్ ఇండియా రిటైరీస్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌లో సభ్యత్వం కలిగిన జిల్లా కోఆర్డినేషన్ కమిటీ తమ సమస్యలను ఎప్పటికప్పుడు కేంద్ర నాయకత్వానికి తెలియచేస్తున్నదని చెప్పారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ బ్యాంకుల విశ్రాంత ఉద్యోగులు ఏడు లక్షల మందికిపైగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. రెండు దశాబ్దాలుగా పెన్షన్ అప్డేషన్, హెల్త్ ఇన్సూరెన్స్ స్కీముల్లో మెరుగుదల, జాతీయస్థాయిలో అన్ని యూనియన్లలో కలిసి సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని తదితర సమస్యలపైన డిమాండ్ చేస్తూ త్వరలో ఉద్యమ కార్యాచరణ చేయనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా బ్యాంకుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సమావేశం ముక్తకంఠంతో తీర్మానించింది. జిల్లా అధ్యక్షులు కె.హరిబాబు సభకు అధ్యక్షత వహించగా కోఆర్డినేషన్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీబీ మురళీ కృష్ణ, కార్యనిర్వహక కార్యదర్శి వై.హనుమంతరావు, జాతీయ కమిటీ నాయకులు యర్ర కోటేశ్వరరావు, ఏ.వెంకయ్య, ఆంధ్రబ్యాంక్ రిటైరీ ఎంప్లాయిస్ నాయకులు పి.కిషోర్ కుమార్, శివాజీ, ఎంవీ నిరంజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల ద్రోహి ఎమ్మెల్యే ముస్తఫా

విశాలాంధ్ర-గుంటూరు : ముస్లిం సమాజం నిన్ను నమ్మి రెండు పర్యాయాలు శాసనసభ్యునిగా గెలిపిస్తే పది సంవత్సరాలుగా ముస్లింల అభివృద్ధికి ఏమీ చేయకపోగా ముస్లింల సంక్షేమానికి వెన్నుదన్నుగా ఉన్న అంజుమన్ స్థలాలను బినామీల పేరుతో కబ్జా చేయాలని చూడడం క్షమించరాని నేరమని, ముస్లింల ద్రోహిగా ముస్తఫా చరిత్రలో నిలిచిపోయాడని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర మైనారిటీ నాయకులు షేక్ నాయబ్ కమాల్ అన్నారు. దిక్కూ మొక్కు లేని ఒక డమ్మీ సంస్థ పేరుతో కోట్ల రూపాయల అంజుమన్ స్థలాలను కబ్జా చేయాలని చూస్తున్న తూర్పు శాసనసభ్యుడు ముస్తఫాపై ఆయన మండిపడ్డారు. సోమవారం ఆయన జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ముస్లింల అభివృద్ధికి ఉపయోగపడాల్సిన అంజుమన్ స్థలాలను ధారాదత్తం చేయటానికి నీకున్న అర్హతలేమిటని ముస్తఫాని ప్రశ్నించారు. అంజుమన్ సంస్థకు కేర్ టేకర్‌గా నీ తమ్ముడు కర్నుమాని పెట్టుకుంది స్థలాలను దోచుకునేందుకేనా అని ధ్వజమెత్తారు. కనురెప్పే కాటేసిన చందాన కాపాడాల్సిన వాళ్లే కబ్జాలు చేయటానికి ప్రయత్నం చేయటం అత్యంత దుర్మార్గమన్నారు. మీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని విలువైన ఆస్తుల్ని కొల్లగొడుతుంటే ఆయన స్ఫూర్తితో నువ్వు ముస్లింల అభివృద్ధికి కేటాయించిన స్థలాలను దోచుకోవాలని చూస్తున్నవా అని దుయ్యబట్టారు. ముస్లింలకు చెందిన వక్ఫ్ బోర్డ్, అంజుమన్ స్థలాలలో ఒక్క అంగుళం దోపిడీకి గురైన జనసేన పార్టీ సహించదని, తీవ్రస్థాయిలో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

వ్యర్థాల సేకరణకు ఈ-ఆటోలు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు నగరంలో ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణకు ఈ-ఆటోలు అందు బాటులోకి రానున్నాయని, ఆటోల నిర్వహ ణకు కార్మికులకు తగిన శిక్షణ ఇస్తున్నామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం ఇన్నర్ రింగ్ రోడ్ లో ఈ-ఆటోల శిక్షణ పూర్తి చేసుకున్న కార్మికులు చేపట్టిన ట్రయల్ రన్‌ను కమిషనర్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్లాప్ (క్లీన్ ఆంధ్రప్రదేశ్)లో భాగంగా గుంటూరు నగరానికి 220 ఈ-ఆటోలను అందించిందని, వాటిని నడిపేందుకు కార్మికులకు గత నెల రోజుల నుండి ప్రత్యేక శిక్షణా కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ- ఆటోలు అందుబాటులోకి వస్తే నగరంలో సమగ్రంగా పారిశుధ్య పనులు నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయడానికి అవకాశం కల్గుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్.ఈ. భాస్కర్, ఎం.హెచ్.ఓ.. డాక్టర్ భాను ప్రకాష్, ఈ.ఈ కొండారెడ్డి, డి.ఈ.ఈ. హనీఫ్, ఎస్.ఎస్.లు రాంబాబు, ఆనందకుమార్, సోమ శేఖర్, ఆయుబ్ ఖాన్, ఏ.ఈ. దుర్గా ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, పాల్గొన్నారు.

అద్దంకి రత్తయ్యకు సన్మానం

విశాలాంధ్ర-తెనాలి : శక పురుషుని శతజయంతి మహోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలిలో పెమ్మసాని థియేటర్లో సంవత్సరం పాటు జరుగుతున్న ఉచిత సినిమా ప్రదర్శనలలో భాగంగా సోమవారం పరువు ప్రతిష్ఠ సినిమా ప్రదర్శించారు. సత్కారాల పండుగ సందర్భంగా ప్రముఖ పౌరాణిక, సాంఘిక నాటక కళాకారుడు అద్దంకి రత్తయ్యను సన్మానించారు. కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు, కళాకారలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర-తెనాలి : జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో అనేక సమస్యలు ఉన్నాయని ఆ సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్ఎంఓకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో గైనకాలజీ విభాగం వద్ద స్కానింగ్ కోసం గర్భిణీలు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. స్కానింగ్ సమయంలో వైద్య అధికారులు సరిగ్గా స్పందించడంలేదని గర్భిణులు ఆరోపిస్తున్నారన్నారు. రిపోర్టుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పండిందన్నారు. ఈ సమస్యలపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి బిల్లా రాజేష్ మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. పేదవాడు ఎంతో ఆశతో మెరుగైన వైద్యం అందుతుందని ఇక్కడికి వస్తున్నారని అటువంటి పేద వారికి చివరికి నిరాశే ఎదురవుతుందని ఆరోపించారు. సెక్యూరిటీ సిబ్బంది కూడా పేషెంట్లకు సరైన సమాధానం ఇవ్వకుండా ఇబ్బందికి గురి చేస్తున్నారని అన్నారు. వీరిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ - ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నాకి దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు, పల్నాటి నాగరాజు, సాయి, శ్రీను, శేఖర్, కొండ, మోకరాల శివ, బిల్లా రాజేష్, నియోజక వర్గ నాయకులు రవితేజ, అశోక్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్పాన్సర్‌షిప్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-ఫిరంగిపురం : కేంద్ర ప్రాయోజిత పథకం మిషన్ వాత్సల్య క్రింద స్పాన్సర్‌షిప్ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ ప్రసూన ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల లోపు రక్షణ లేదా సంరక్షణ అవసరమైన పిల్లల కుటుంబాల పిల్లలకు ఆర్థిక లేదా ఇతరత్రా అనగా పిల్లల వైద్య, విద్య, అభివృద్ధి అవసరాలను తీర్చడానికి అనుబంధ మద్దతును అందించడం కోసం కేంద్ర ప్రాయోజిత పథకం అయినటువంటి మిషన్ వాత్సల్య క్రింద స్పాన్సర్‌షిప్ షరతులతో కూడిన సహాయంగా పిల్లలకు నెలకు ఒక్కొకరికి రూ.4 వేలు అందిస్తారన్నారు. తల్లి వితంతువు లేదా విడాకులు తీసుకున్న లేదా కుటుంబం విడిచిపెట్టిన పిల్లలు, పిల్లలు అనాథలుగా పిల్లలను చూసుకోలేని వారు, జేజే యాక్ట్ 2015 ప్రకారం రక్షణ, సంరక్షణ అవసరమైన పిల్లలు అనగా కుటుంబంతో లేని పిల్లలు, ఏదైనా ప్రకృతి వైపరీత్యానికి గురైన పిల్లలు, బాల కార్మికులు, అంగవైకల్యం కలిగిన పిల్లలు తదితరులను అర్హులుగా గుర్తించడం జరుగుతుందన్నారు. కుటుంబ సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.72 వేలు, అర్బన్ ప్రాంతాలలో రూ.96 వేలు మించరాదని చెప్పారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల కేంద్రమైన దుగ్గిరాలలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మండలంలో ఐదు సెంటర్లలో 714 విద్యార్థులు ఉండగా దుగ్గిరాల జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో, జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో, జిల్లా పరిషత్ ఈమని హైస్కూల్లో, పెదపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్లో, రేవేంద్ర పాడు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండలంలో పదో తరగతి విద్యార్థులు, 714 మంది విద్యార్థులకు గాను 709 విద్యార్థులు హాజరయ్యారు. 5 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. విద్యార్థులు ప్రశాంతంగా రాయడానికి కావలసిన ఏర్పాట్లు రెవెన్యూ డిపార్ట్మెంట్ స్థానిక తాసిల్దార్ కె మల్లేశ్వరి, మెడికల్ డిపార్టుమెంటు డాక్టర్ కృష్ణవేణి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంటు, పోలీసు డిపార్ట్మెంట్ స్థానిక ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు ఎం ఏడుకొండలు, బి భారతి హైస్కూల్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు కుటుంబాలకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-దుగ్గిరాల : ఈమని గ్రామంలో ఆరు కుటుంబాలకు రూ.85 వేల ఆర్థిక సహాయం స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అందజేశారని ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి అన్నారు. ఈమని ఎస్సీ కాలనీకి చెందిన కనపాల పాములు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. మృతిని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్కే తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ బాధిత కుటుంబానికి అండగా ఉండేలా రూ.15 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేయించారు. ఇదే కాలనీకి చెందిన వల్లూరు రవికుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. ఆ కుటుంబానికి అతని కుటుంబ సభ్యులకు రూ.15 వేలు సాయం అందజేయించారు. ఇదే కాలనీకి చెందిన పులివర్తి రామయ్య కిడ్నీ వ్యాధితో బాధపడుతూ ఇటీవల మృతిచెందగా... నిరుపేద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎస్సీ కాలనీకే చెందిన పెండ్యాల యాకోబు పక్షవాతానికి గురై పనికి వెళ్లలేక కుటుంబం ఇబ్బంది పడుతుందన్న సంగతి స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి సాయం అందజేశారు. క్యాన్సర్ బారిన పడిన మరొక మహిళ చొప్పర రత్నకుమారికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ చైర్మన్ నలుకుర్తి యేసుపాదం, వైసీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరావు, నాయకులు పిల్లి ధర్మరత్నం, జమ్ముల లోకేష్, కొమ్మూరు నాగరాజు, పెండ్యాల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలపై నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఏపీజేఏసీ అమరావతి పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా శాఖ అధ్వర్యంలో పెన్షనర్ల సమస్యలపై స్థానిక కలెక్టరేట్‌లోని ఆ సంఘం కార్యాలయం వద్ద సోమవారం నిరసన ప్రదర్శన జరిగింది. ప్రతి నెలా మొదటి తేదీన పెన్షన్ విడుదల చేయాలని, ఈ.హెచ్.ఎస్. కార్డుపై అన్ని గుర్తించిన ఆసుపత్రుల్లో వైద్యం అందించాలని, పెండింగ్‌లో వున్న డి.ఏ. బకాయిలు 2018 జులై నుంచి రావల్సినవి వెంటనే చెల్లించాలని, 2022 జనవరి, జులై, 2023 జనవరి నెలల్లో కేంద్రం విడుదల చేసిన 3 విడతల డీఏలను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఇవ్వాలని, పీఆర్సీలోని లోపాలను సవరించాలని తదితర సమస్యలపై నినదించారు. జిల్లా కార్యదర్శి సి.హెచ్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.సుబ్బారావు, రామకృష్ణ, సాంబశివరావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

మండల్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కేంద్ర ప్రభుత్వం బీపీ మండల్ కమిషన్ నివేదికను రాజకీయ రిజర్వేషన్లతో సహా పూర్తిగా అమలు చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక చుట్టుగుంటలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓబీసీలకు రిజర్వేషన్ కోసం రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ కృషి చేశారన్నారు. బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్ కోసం ఒక ప్రతిపాదన చేసి దానిని ఆమోదిం చడానికి రాజ్యాంగ సభలో అంబేద్కర్ తీవ్ర పోరాటం చేయవలసి వచ్చింద న్నారు. అంబేద్కర్ ఉద్యమ ఫలితంగా వేసిన కాలేల్కర్ కమిటీ రిపోర్టులో చేసిన సిఫారసులు బీసీలకు ప్రయోజనం కలిగించేవిగా లేకపోవడంతో కమిషన్ అధ్యక్షుడే అంగీ కరించని ఈ సిఫారసులను అమలు చేయలేమని పార్లమెంట్లో ప్రకటించారు. ఫలితంగా కాలేల్కర్ కమిషన్ సిఫారసులు కాలగర్భంలో కలిసిపోయాయని ఆయన అన్నారు. రాష్ట్ర యువజన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడుతూ బీసీలను ఓటుబ్యాంకుగా మాత్రమే చూస్తున్నాయని ఇక సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో మల్లె ఈశ్వర్ రావు, కొల్లూరి హనుమంతరావు, ద్వారకా శ్రీను పాల్గొన్నారు.

వ్యక్తిగత సమాచార పరిరక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వ్యక్తిగత గోప్యతను ప్రజల ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు గతంలోనే నిర్ధారించిందని, దానిని సంరక్షించే బాధ్యత ప్రభుత్వానిదే నని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అన్నారు. సోమవారం అవగాహన సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాప్యం లేకుండా వ్యక్తిగత సమాచార పరిరక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఫోన్ నెంబర్లు, ఈ-మెయిళ్ళు, చిరునామాలు తదితర ఆన్‌లైన్ ఆర్థిక కార్యకలాపాల వరకు ప్రజల ఆంతరంగిక వివరాలన్నీ అంగడి సరుకులవుతున్నాయని పలు ఉదంతాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. 24 రాష్ట్రాలు, 8 ప్రధాన నగరా లకు చెందిన 66.9కోట్ల మంది సున్నిత సమాచారాన్ని అక్రమంగా సేకరించి అమ్ముకుంటున్న ఢిల్లీ వాసి వినయ్ భరద్వాజ్ ఉదంతం దేశ వ్యాప్తంగా గగ్గోలు పుట్టిస్తుందని, రక్షణ శాఖ ఉద్యోగులతో పాటు సుమారు 17కోట్ల మంది వ్యక్తిగత వివరాలను కాజేసిన సైబర్ నేరగాళ్ళు ఇటీవలే చట్టం చేతికి చిక్కారన్నారు. విచ్చలవిడిగా పేట్రేగుతున్న సైబర్ నేరగాళ్ళ మూలంగా భారతీయుల గోప్యత హక్కు గాలిలో దీపమవుతుందన్నారు. ఈ దుస్థితిలో మార్పు రావాలంటే వ్యక్తిగత సమాచార పరిరక్షణకు పటిష్టమైన శాసనం అవసరమని తెలిపారు.

బీసీలు ఏకమై గుణపాఠం చెబుతాం...

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: బీసీలను దగా చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 142 కులాల్లోని బీసీలు ఏకమై తగిన గుణపాఠం చెప్పనున్నామని జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో వేములకొండ శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా బిసి విభాగం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే బీసీలకు రాజకీయంగా అవకాశాలు లభించాయని అన్నారు. బిసిలకు ఆర్థికంగా మెరుగైన జీవితం అందించేందుకు టీడీపీ వ్యవస్థాపకులు, స్వర్గీయ ఎన్టీఆర్ చొరవ తీసుకున్నారు. దీనిని చంద్రబాబు మరింతగా ప్రోత్సహించారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బిసిలను అడుగడుగునా అణచివేస్తున్నారు. తమ్మిశెట్టి రమాదేవి మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న బిసి విభాగం అనుబంధ కమిటీలు, బిసి సాధికార సమితి కమిటీలు వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. సీనియర్ నాయకులు నిమ్మల శేషయ్య, మద్దిరాల గంగాధర్, రేఖా సుధాకర్ గౌడ్, అడకా శ్రీనివాసరావు మాట్లాడారు.

ప్రజ్ఞాచారికి సాహితీ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

విశాలాంధ్ర-తెనాలి : తండ్రి వారసత్వం పుణికి పుచ్చుకుని పలు పుస్తకాలు రాసిన ప్రజ్ఞాచారి ఏప్రియల్ 9, 10 తేదీలలో తిరుపతి మహతి ఆడిటోరియం నందు జరుగు ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు తెనాలి రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన మధుర కవి నూతక్కి అబ్రహం తనయుడు సాహితీ రత్న నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారికి సాహితీ బ్రహ్మోత్సవాల కమిటీ ఆహ్వానం పలికింది. ఈయనకు గతంలో దళిత ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా జాతీయ అంబేద్కర్ అవార్డును ప్రొఫెసర్ టి.యన్.స్వామి చేతుల మీదుగా ప్రదానం చేశారు. జాషువా కళాపనిషత్ తెనాలి పద్మభూషణ్ అవార్డు ఇటీవల సాహితీ రత్న అవార్డు కూడా అందుకున్నారు. తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న ప్రజ్ఞాచారి మహర్షి యెహోను, ఆకలి సచ్చిపోయింది, నూరేళ్ళ పల్లె చరిత్ర, కొలకలూరు గ్రామ చరిత్ర, అక్షర రక్ష, అమ్మ పద్య కావ్యం, ఆత్మ ఘోష వచన కావ్యం ఇలా ఎన్నో రాశారు. సాహితీ బ్రహ్మోత్సవాల తరుపున ఆహ్వానం రావడం గర్వించదగిన విషయమని కొలకలూరు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పలువురు ప్రజ్ఞాచారికి అభినందనలు తెలిపారు. నోట్: ఈ వార్తను ఫొటోతో ప్రచురించగలరు.

యేసు నామ క్షేత్రం ఆధ్వర్యంలో సమావేశం

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామంలో యేసు నామ క్షేత్రం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. యేసు నామ క్షేత్రం నిర్వాహకులు రావులపాటి ఈనాక్ శిరీష్ అధ్యక్షతన కార్యక్రమం జరిగినది. ముఖ్యఅతిథిగా కింగ్ డం కమ్యూనిటీ చర్చ్ సికింద్రాబాద్ పాస్టర్ జి.కమల్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జి.కమల్ మాట్లాడుతూ యేసు నామ క్షేత్రం లక్ష్యం, సర్వ మానవాళి సుఖశాంతులతో ఆనందంగా జీవించాలని, ప్రభువైన యేసుక్రీస్తు అందరికీ రక్షణ కల్పించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దుగ్గిరాల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ప్రతినెల ఒక గ్రామంలో గ్రామం కోసం, సంఘం అభివృద్ధి కోసం, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని అన్నారు. అధ్యక్షులు జనరల్ సెక్రెటరీ విజయరావు, సంఘ పెద్దలు అచ్యుత్ రామయ్య, రమాదేవి, పాస్టర్లు ఎస్పీ కృష్ణా, ఎం.రవికుమార్, మండేపూడి ఐజయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ నగరంపాలెం, శ్రీనివాసరావు తోట, అచ్చయ్య దాబాల సెంటరు, మున్సిపల్ డోర్ నం.25-15-371రు కాపురస్తుడు **లేటు జుజ్జూరు మస్తాన్ రావు గారి కుమారుడు జుజ్జూరు సూర్య ప్రకాష్** యొక్క సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు యొక్క కుటుంబ ఆస్తికి చెందిన గుంటూరు డిస్ట్రిక్ట్, గుంటూరు సబ్ డిస్ట్రిక్టు గుంటూరు కార్పొరేషన్ ఏరియాలో చేరిన శ్రీనివాసరావు పేట Old Ward No.17, New Ward No.22, Block No.18, T.S.No.515 దస్తావేజు నం. 5091/1970, dated **19-11-1970** నంబరు గల డాక్యుమెంట్లు మరియు మరికొన్ని డాక్యుమెంట్లు గల కవరును తీసుకొని **29-03-2023** జిరాక్సు కాపీలను తీయించు నిమిత్తము శ్రీనివాసరావు తోటలోని తన ఇంటి నుండి వారి ఏరియా వార్డు సచివాలయము దగ్గరలోని జిరాక్సు షాపు నందు జిరాక్సు కాపీలను తీసుకొనుటకు తన ద్విచక్ర వాహనముపై వెళ్ళుచుండగా సదరు ద్విచక్ర వాహనము నుండి పై నంబరు గల దస్తావేజు మరియు మరికొన్ని దస్తావేజులు మరికొన్ని పేపర్లు కవరు మార్గ మధ్యములో జారీ పడిపోయినది. సదరు దస్తావేజులు పోయిన విషయము చుట్టుప్రక్కల ఎంత విచారించిననూ వాటి ఆచూకీ దొరకలేదు. కావున పై నంబరు గల దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల నాకు గాని నా క్లయింటు అయిన **జుజ్జూరు సూర్య ప్రకాష్** సెల్ నం. **9949045225**రు కు గాని అందజేసినవారికి తగిన పారితోషికము ఇవ్వబడును అట్లుగాక సదరు దస్తావేజును వుపయోగించి ఏ విధమైన అన్యాక్రాంతములు చేసినయెడల నా క్లయింటు తీసుకొనే సకల చర్యలకు తత్సంభితవారు భాద్యులు అగుదురు.

ఓర్చు జనార్ధనరావు, న్యాయవాది గుంటూరు. సెల్ : 9502389817

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, శ్రీనగర్ 1వ లైను, డోరు నెం.4-16-197రు కాపురస్తులు **(LATE) KONATHAM RAVINDRA BABU** గారి కుమారుడు **KONATHAM VINOD RAVINDRA** (సెల్: 80085 75514) అను నేను నా మైనర్ (16 సం॥లు) కుమార్తె అయిన **KONATHAM AASHRITHA SRI LEKHA** పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **T0690997** ఒరిజినల్‌ను జేబులో పెట్టుకుని ది.**01-04-2023**న నా ఇంటి వద్ద నుండి లాడ్జిసెంటర్‌కు బైకుపై జిరాక్సు కోసం వెళ్లు చుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా నా కుమార్తె పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, శ్రీనగర్ 1వ లైను, డోరు నెం.4-16-197రు కాపురస్తులు **(LATE) KONATHAM RAVINDRA BABU** గారి కుమారుడు **KONATHAM VINOD RAVINDRA** (సెల్ : 80085 75514) అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం.**U0366851** ఒరిజినల్‌ను జేబులో పెట్టుకుని ది.**01-04-2023**న నా ఇంటి వద్ద నుండి లాడ్జిసెంటర్‌కు బైకుపై జిరాక్సు కోసం వెళ్లు చుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా నా యొక్క పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

పాస్ పోర్ట్ పోయినది

చల్లా శివారెడ్డి S/o చల్లా వెంకటరెడ్డి డోరు.నెం. **5-250/2**, బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర, నూతక్కి పోస్టు, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. నా యొక్క ఇండియన్ పాస్‌పోర్ట్ ది. **10-3-2023** నూతక్కి నుండి మంగళగిరి బైక్ మీద వెళుతున్నప్పుడు దారిలో పోయినది. పాస్‌పోర్ట్ జారిచేసిన తేది. **13-12-2017**, పాస్‌పోర్ట్ నెం. **R7887672** పాస్‌పోర్ట్ ఎక్స్‌పైరి తేది. **12-12-2027** దొరికిన యెడల ఈ అడ్రస్‌కు తెలియజేయగలరు. ఫోన్. **8332032282**

CHANGE OF NAME

I, **SHAIK RAZWAHA** (Old Name) W/o. **SHAIK SATTAR**, Resident of D.No.53-2-198/1, 2nd Line, Venkatraopet, Guntur - 522001, Guntur District, Andhra Pradesh, India. Hence I have changed my name **SHAIK RIZWANA** (New Name). Hereafter my name is known as **SHAIK RIZWANA** (New Name).

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

ప్రజా చైతన్య యాత్రలు జయప్రదం చేయండి: మారుతి

విశాలాంధ్ర-వినుకొండ: సీపీఐ జాతీయ సమితి పిలుపుమేరకు ఏప్రిల్ 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజు ఆయా నియోజకవర్గ కేంద్రా లలో ఆయన విగ్రహం వద్ద దేశ్‌కు బచావో- బీజేపీ హటావో నినాదాలతో సభలు సమావేశాలు ప్రారంభించి వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో ఇంటింటికి ప్రజా చైతన్య ప్రచార యాత్రలు నిర్వహించ తలపెట్టినట్లు సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ తెలిపారు. సోమవారం పట్టణంలోని శివయ్య భవన్లో సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ ఏకపక్ష నియంతృత్వ పోకడలను నిరసిస్తూ దేశంలోని ఆయా రాష్ట్రాలలో ఉన్న బిజెపి యేతర ప్రభుత్వాలపై, కేంద్ర ప్రభుత్వ అడుగులకు మడుగులొత్తని రాష్ట్రాలకు చట్ట ప్రకారం రావలసిన నిధులను ఇవ్వకుండా ఆయా ప్రభుత్వాలను ఇబ్బందుల పాలు చేస్తూ గట్టిగా ప్రశ్నించిన వారిపై ఈడి, సీబీఐ సంస్థలతో దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురి చేయడం, ఆయా రాష్ట్రాలలో గవర్నర్లను ఆ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నడిపిస్తూ కక్షపూరితంగా వ్యవహరించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. దేశంలోని ప్రజానీకంపై అధిక పన్నుల భారాలను మోపుతూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్య ప్రజలపై ధరల భారాలను ఇబ్బడి ముబ్బడిగా మోపుతునా రని ఆయన విమర్శించారు. ముఖ్యంగా మన రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వకపోగా ప్రత్యేక నిధులు కూడా ఇవ్వలేదని రాష్ట్ర రాజధానికి శంకుస్థాపన చేసిన ప్రధాని నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజధాని అమరావతిని మూడు ముక్కలు చేస్తుంటే రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతాంగం, రాష్ట్ర ప్రజలు రాజధానిగా అమరావతి ఉండాలని ఉద్యమాలు చేస్తుంటే ప్రధానమంత్రికి ఏమీ తెలియనట్లు చూస్తూ నాటకాలు ఆడుతున్నారని ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రిని ఆశీర్వదిస్తూ, ఇక్కడ రాష్ట్ర బిజెపి నాయకులతో అమరావతి రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇవ్వకుండా రాష్ట్రాన్ని కష్టాల కడలిలో దింపి ఆనందిస్తున్నారని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఇవ్వ వలసిన నిధులను నిలిపివేసి కర్ణాటక రాష్ట్రంలోని ఎగువ భద్ర ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టు షహెూదా ఇచ్చి 5300 కోట్ల రూపాయలు నిధులను విడుదల చేయడం కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి తీరని ద్రోహం చేయడమేనని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం కేంద్ర ప్రభుత్వం ఆడుతున్న నాటకాలను పూర్తిగా గమనిస్తున్నారని అన్నారు. విశాఖ రైల్వే జోన్ ఇవ్వకపోగా ఎన్నో పోరాటాలు చేసి ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పాలని కేంద్రం చూస్తున్నదని 700 రోజులుగా రాష్ట్ర ప్రజలు విశాఖపట్నం ప్రాంత ప్రజలు ఉక్కు ఫ్యాక్టరీలో కార్మికులు కష్టజీవులు తీవ్రంగా పోరాడుతూ వ్యతిరేకిస్తున్నారని అయి నను ఈ కేంద్రానికి కనికరం లేదని అన్నారు. సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు సిపిఎం పట్టణ కార్యదర్శి బొంకూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్షాల ప్రజా చైతన్య పాద యాత్రలలో ప్రజలను చైతన్యవంతులను చేస్తామని కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలను నియంతృత్వ పోకడలను ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాలరాస్తున్న విధానాలపై ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ఇంటింటికి కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తామని కావున ప్రజలు కార్మికులు కష్టజీవులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి, రైతు సంఘం జిల్లా నాయకులు ఉలవలపూడి రాము, మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా, మాజీ పట్టణ కార్యదర్శి పటాన్ లాల్ ఖాన్, రైతు సంఘం నాయకులు కే.శివరామకృష్ణ, సిపిఐ బొల్లాపల్లి మండల కార్యదర్శి పిన్నబోయిన బోయిన వెంకటేశ్వర్లు, సిపిఐ వినుకొండ, నూజెండ్ల మండల కార్యదర్శులు బూదాల సాగర్, ఏ పవన్ కుమార్ లు పాల్గొన్నారు.

సీఎం పర్యటన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ : ఈ నెల 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని చిలకలూరిపేట మండలం లింగంగుంటలో లాంఛనంగా ప్రారంభించనున్న సందర్భంగా అధి కారులందరూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తిం చాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు. నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ డివిజన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సామాన్య ప్రజానీకానికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం కావున ఏఎన్ఎంలు అందరూ ముఖ్యమంత్రి కార్యక్రమానికి హాజర య్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మజ్జిగ ప్యాకెట్లు, మంచినీరు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పార్కింగ్ సమస్య లేకుండా చూడాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, రెవిన్యూ డివిజనల్ అధికారి వినాయకం తదితరులు పాల్గొన్నారు.

సమాచారం లేక విద్యార్థుల ఇక్కట్లు

విశాలాంధ్ర-కారంపూడి : పది పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలలకు పరిక్షలు జరిగే రోజు పూర్తిగా సెలవును ప్రభుత్వం ప్రకటించింది. మిగతా పాఠశాలలకు ఒంటి పూట బడులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. స్థానిక బీజెడ్‌పీ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. ఆ పాఠశాలకు సోమవారం పూర్తి సెలవు. ఈ సమాచారం విద్యార్థులకు చేరవేయడంలో పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం వహించారు. సమాచారం లేని విద్యార్థులు సమీప గ్రామాల నుంచి పాఠశాలకు మధ్యాహ్నం 12 గంటలకే పరిగెతుకువచ్చి పరీక్షా కేంద్రం గేట్ వద్ద పడిగాపులు కాశారు. పరీక్షా సమయం అనంతరం బయటకు వచ్చిన సిబ్బంది పాఠశాలకు సెలవని చెప్పడంతో ఉసూరుమంటూ మండుటెండలో తిరిగి పక్క గ్రామాలలోని తమ ఇళ్లకు చేరారు.

వినుకొండకు మహానంది పురస్కారం లభ్యం

విశాలాంధ్ర-వినుకొండ: ఆదివారం ఏ. ఎన్. ఎస్. 24 టీవీ (వేయి గొంతు కుల వేదిక) వారు నిర్వహించిన ఉగాది మహా నంది పురస్కార మహాసభ విజయవాడ బసవపున్నయ్య కళాకేంద్రం బాలోత్సవ భవన్లో వినుకొండకు చెందిన బొద్దుచర్ల ప్రసాదరావుకు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ మరియు ఏపీ ఐ డి జి చైర్మన్ బండి పుణ్యశీల చేతుల మీదుగా మహానంది పురస్కారం మరియు ప్రశంస పత్రం అందుకోవటం నాకు చాలా ఆనందంగా ఉందని ప్రసాదు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎస్ 24 టీవీ సీఈఓ. అశోక్ కుమార్, మెగా డైరెక్టర్ హనుమండ్ల. నాగరాజు, కోఆర్డినేటర్ శ్రీమతి పద్మావతి, పాల్గొన్నారు. ఇప్పటివరకు ప్రసాద్ రావు, కళా సాహిత్యం సంగీత వివిధ సేవా రంగాలలో అనేక సేవలందించి వారికి ఈ పురస్కారం ఇవ్వడం జరిగింది చిత్రకళలో అనేక సేవలందించిన గాను ఈ పురస్కారం ప్రసాదరావుకు లభించిందని వక్తలు తెలిపారు. అనంతరం ప్రసాదరావు మాట్లాడుతూ ఈ పురస్కారం నాకు కాదు మా వినుకొండ ప్రజలకి చెందుతుందని ఆయన అన్నారు.

టీడీపీతోనే యువతకు న్యాయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి ప్రతి ఏటా జనవరి ఒకటో తారీఖున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారని, కానీ నాలుగేళ్ల నుంచి ఒక్క జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి పుల్లారావు మండిపడ్డారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్‌పై వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపటం లేదని ప్రశ్నించారు. నెలకు రూ.5 వేలు వలంటీర్ ఉద్యోగాలతో యువతని నిరాశపరిచారని, రాష్ట్రంలో 6 లక్షల మంది ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నారని, వారంతా ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారారని అన్నారు. దీనికి కారణం జగన్ రెడ్డి చేతకాని పాలన కాదా అని నిలదీశారు. వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థ నాశనం అయ్యిందని, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా టీచర్లు లేరని మండిపడ్డారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో విదేశీ విద్య పథకం ద్వారా పేద విద్యార్థులు విదేశాల్లో చదువుకునేవారని జగన్ రెడ్డి దాన్ని నిర్వీర్యం చేశారన్నారు. యువత భవిష్యత్తు మారాలంటే తెలుగుదేశంతోనే సాధ్యమవుతుందన్నారు.

పాదయాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్: దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేస్తూ, దేశ సంపదను దోచిపెడుతూ లక్షలాది మంది కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు ఎండగట్టేందుకు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు జరిగే ప్రజాపోరులో నిర్వహించే భాగంగా పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ పెద్దకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బైరాపట్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన అచ్చంపేటలో జరుగుతున్న ప్రజా పోరులో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉన్న మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలపై రోజురోజుకు పెరుగుతున్న దాడులను అరికట్టేందుకు యావత్ ప్రజలు సమైక్య ఉద్యమానికి నాంది పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సిపిఐ నాయకులు పొన్నం కొటేశ్వరరావు, నాయకులు చెలికాని అశోక్, బందారుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన పది పరీక్షలు

విశాలాంధ్ర-రెంటచింతల: రెంటచింతలలో సోమవారం పది పరీక్షలు ప్రశాంతంగా ఆరంభమైనాయి. మూడు కేంద్రాలలో 683 మంది బాల బాలికలు హాజరైనారు. స్థానిక తహశీల్దార్ పుల్లారావు, ఎంఈఓ వెంకటేశ్వర్లు కేంద్రాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు దగ్గరుండి బందోబస్తు ఏర్పాటు చేశారు.

విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలి

విశాలాంధ్ర-విజయపురి సౌత్ : విధి నిర్వహణలో ఎస్పీఎఫ్ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ బ్రహ్మాచారి అన్నారు. నూతనంగా అడిషనల్ కమాండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఇక్కడి నుంచి హైదరాబాద్ హైకోర్టుకు బదిలీ అయిన అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్‌తో కలిసి నాగార్జున సాగర్‌లోని ఎస్పీఎఫ్ కార్యాలయంలో సోమవారం అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మాచారి మాట్లాడుతూ ఎస్పీఎఫ్ సిబ్బంది ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా అధికారులు ప్రజలతో మర్యాదగా మెలగాలన్నారు. ఏదైనా సమస్య వస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అసిస్టెంట్ కమాండెంట్‌గా చంద్రశేఖర్ నిబద్ధతతో పని చేసి ఆదర్శంగా నిలిచారని కోరారు. అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో బదిలీలు సర్వ సాధారణమన్నారు. అనంతరం ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్ బ్రహ్మాచారి బదిలీ అయిన అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్, జెన్కో ఆర్ఐ నరేష్‌లను ఉద్యోగులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాగర్ డ్యామ్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, ఇరిగేషన్ డిఈ మురళీధర్, ఎస్పీఎఫ్ ఎస్ఐ విజయ్ కుమార్, జెన్కో ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ నరసింహులు, దయానంద్, మట్టారెడ్డి, సక్రు, వెంకటేశ్వరరెడ్డి, డీడీ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్తుతో ఆటలా: యరపతినేని

విశాలాంధ్ర-గురజాల: రాష్ట్ర ప్రభుత్వం డబ్బుల కోసం చదువుకునే విద్యార్థుల్ని మత్తుమందులకి అలవాటు చేసి రాష్ట్రాన్ని ఒక గంజాయి రాష్ట్రం లాగా చేసి పిల్లలు భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుతుందని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు మండిపడ్డారు. విద్యార్థులను గంజాయి మత్తులో ముంచుతూ వారి జీవితాలను సర్వనాశనం చేస్తున్న ఈ ప్రభుత్వం పట్ల పిల్లల తల్లిదండ్రులు కూడా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది అని యరపతినేని ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో ఎక్కడ చూసినా గంజాయి సాగు విపరీతంగా కొనసాగుతుంది అని, గతంలో విశాఖ ఏజెన్సీల్లో సాగుతున్న గంజాయి నేడు ఈ ప్రభుత్వం హయాంలో పల్నాడులో కూడా విస్తృతంగా అన్ని గ్రామాల్లో సాగు చేస్తున్నారు అని, వైసీపీ నేతలు దాన్ని వ్యాపార కేంద్రాలుగా మార్చుకుని చదువుకునే పిల్లలకు అమ్మడం, ప్రతి ఒక్కరిని గంజాయికి అలవాటు చేయడం, డబ్బుల కోసం ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్న ఎంతోమంది పిల్లల జీవితాల్ని నాశనం చేసే ఈ ప్రక్రియను ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈరోజు అందరూ కూడా ఖండించాల్సిన అవసరం ఉంది అని ఆయన అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ గంజాయి వ్యాపారం, గంజాయి సాగు మూడుపూవులు ఆరు కాయలుగా నడుస్తుంది అని, దీన్ని నిరోధించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ గంజాయి సాగు ఎక్కడెక్కడ పల్నాడులో ఉందో దాన్ని వెంటనే ధ్వంసం చేసి, దానికి కారకులైన వారిపై కేసు నమోదు చేసి పిల్లల భవిష్యత్తుని కాపాడాలని ఆయన కోరారు.

త్వరితగతిన సేవలు అందించాలి

విశాలాంధ్ర-అమరావతి : ప్రభుత్వ సేవల కోసం ఎదురుచూస్తున్న వారికి వీలైనంత త్వరగా సేవలు అందించాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అమరావతి 2 సచివాలయాన్ని ఆకస్మికంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శి గత వారం రోజులుగా సెలవులో ఉండటంతో పాటు కొంతమంది సిబ్బంది విధులకు గైర్హాజరు కావడాన్ని గుర్తించారు. విధులకు గైర్హాజరైనా సేవలు అందించడంలో విఫలమైనా సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ సేవల కోసం సచివాలయానికి వచ్చిన వారికి.. వెంటనే పనులు చేసి పంపించాలని.. పదే పదే కార్యాలయం చుట్టూ తిప్పకూడదని సిబ్బందిని ఆదేశించారు. పెన్షన్లు సకాలంలో పంపిణీ చేయాలని, ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి బిల్లులు దశల వారీగా సకాలంలో చెల్లించాలని సూచించారు.

ఈ-క్రాప్ పరిహారం బొక్కేస్తున్న వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్ : ఈ-క్రాప్ నమోదులో వైసీపీ నాయకులు అక్రమాలకు పాల్పడి రైతులకు అందాల్సిన పరిహారాన్ని బొక్కేస్తున్నారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆరోపించారు. ఈ క్రాఫ్ నమోదులో అక్రమాలు, చెన్నాయపాలెం గిరిజనుల భూములకు రిజిస్ట్రేషన్లు, లబ్దిదారులకు టిడ్కో గృహాల అందజేత వంటి అంశాలపై సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఫిర్యాదు చేశారు. అనంతరం చదలవాడ మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఈ క్రాప్ నమోదులో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రైతుల పేర్లకు వేరే అకౌంట్ నెంబర్లు జత చేసి రైతులకు అందాల్సిన పరిహారాన్ని వైసీపీ నాయకులే బొక్కేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఇదే తంతు కొనసాగుతోందని ఆరోపించారు. మరో వైపు టీడీపీ హయాంలో పేదలకు నిర్మించిన టిడ్కో గృహాలు ఇవ్వకుండా లబ్దిదారులను వైసీపీ ప్రభుత్వం వేదిస్తోందని మండిపడ్డారు. 2017లో ఇచ్చిన లబ్దిదారుల జాబితా ప్రకారమే ఇళ్లు కేటాయించాలన్నారు. లబ్దిదారుల జాబితాను సమాచార హక్కు చట్టం ద్వారా అడిగినా ఇవ్వటం లేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నాలుగేళ్లలో నరసరావుపేట మున్సిపాటీలో అవినీతి జరుగుతోందన్నారు. నెలకు రూ.60 నుంచి 70 లక్షల వరకు ఎమ్మెల్యేకు ముడుపులు అందుతున్నాయన్నారు. ఎమ్మెల్యే అవినీతికి సహకరించలేక, ఒత్తిడి భరించలేక ఇప్పటికే 5 మంది మునిసిపల్ కమిషనర్లు మారారన్నారు. నరసరావుపేట మున్సిపాటిలిలో జరుగుతున్న అవినీతిపై కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. మాచవరం మండలం చెన్నాయపాలెం గిరిజనుల భూములకు రిజిస్ట్రేషన్లు చేయాలని కలెక్టర్‌ను కోరారు. పట్టాలున్నా భూములకు రిజిస్ట్రేషన్ లేకపోవటంతో గిరిజనులు ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలకు అనర్హులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే గిరిజనుల భూములకు రిజిస్ట్రేషన్లు చేయాలని కోరారు.

పది పరీక్షా కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర-నరసరావుపేట : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి విద్యాశాఖ అధికారులను, ఇన్విజిలేటర్‌లను ఆదేశించారు. పల్నాడు జిల్లాలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్‌లు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నరసరావుపేట పట్టణ పరిధిలోని మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, లింగంగుంట్ల అగ్రహారం శంకర భారతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు తనిఖీ చేశారు. పదో తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులు, వారికి కేటాయించిన కేంద్రాల వివరాలను, ఇన్విజిలేటర్లు పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు అడిగి తెలుసుకున్నారు. గదుల్లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులు, బల్లలు, విద్యుత్తు, సౌకర్యం, తాగునీరు, ఉచిత వైద్య సేవా కేంద్రాలను పరిశీలించారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు కేంద్రాలలో ఏర్పాటు చేసిన వసతులపై పూర్తి స్థాయిలో ఆరా తీశారు. పదవ తరగతి పరీక్షలు పగడ్బందీగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

సంషిడ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-శావల్యాపురం : చిన్నతనం నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ, శ్రద్ధ వంటి లక్షణాలను నేర్పుతూ ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదని డాక్టర్ కాసుల పార్వతి అన్నారు. మండలంలోని కనమర్లపూడి సమీపంలోని సంషిడ్ ఇంటర్నే షనల్ పాఠశాలలో సోమవారం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వినుకొండ నిమ్స్ హాస్పటల్ వైద్యురాలు కాసుల పార్వతి హాజరై విద్యార్థులకు పట్టాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి విషయాన్ని నూతన కోణంలో ఆలోచించేలా చేస్తున్న పాఠశాల పద్ధతులు అభినందనీయని, విద్యార్థులకు కేవలం పుస్తకాలలోని అక్షరాలను అభ్యసించడానికి పరిమితం చేయకుండా అనేక కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలిపారు. సంసిడ్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడంలో సంషిడ్ పాఠశాల ముందజలో ఉంటుందని అన్నారు. నేటి మా విద్యార్థులను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగరాజు కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-నరసరావుపేట: నకరికల్లు మండలం చాగల్లు గ్రామ పరిధిలో గత శనివారం పిడుగుపాటుతో మృతి చెందిన మిర్చి రైతు చందా నాగరాజు కుటుంబ సభ్యులను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవపూడి రాము, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూదాల శ్రీనివాసరావు రైతు సంఘం నాయకులు రోడ్డ అంజిరెడ్డిలు సోమవారం పరామర్శించారు. వర్షం వస్తున్నడంతో కళ్ళంలో ఉన్న మిర్చిపై పట్టలు కప్పు తుండగా అకస్మాత్తుగా పిడుగు పడటంతో నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడని, ఇంటికి పెద్ద దిక్కు అయినా నాగరాజు మృతితో తాము అనాధలమయ్యామని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సంఘం నాయకులు రాము తాసిల్దార్‌కు ఫోన్ చేసి నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. రైతు సంఘం ఆ కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు.

పరీక్షలకు 10 మంది విద్యార్థులు గైర్హాజరు

విశాలాంధ్ర-కారంపూడి : పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు 10 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఎంఈవో నాగయ్య తెలిపారు. మూడు సెంటర్‌లలో 716 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా 706 మంది పరీక్షలు రాశారన్నారు. పరీక్షా కేంద్రాలను తహశీల్దార్ జి.శ్రీనివాస్ సందర్శించారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించారో లేదో తనిఖీ చేశారు.

టీమ్ మేనేజ్‌మెంట్ సత్ఫలితాలిచ్చింది..

సన్మానం అందుకున్న పన్నుల వసూలులో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఇక్కడ టీమ్ మేనేజ్‌మెంట్ సత్ఫలితాలు ఇచ్చింది. ఉద్యోగులు, సిబ్బంది సమిష్టిగా చేసిన కృషితో గతంలో ఎన్నడూ లేని విధంగా చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలో అత్యధిక శాతం పన్ను వసూలు చేసి జిల్లాలో రెండో స్థానంలో నిలిచింది. వినుకొండ మున్సిపాలిటీ మొదటి స్థానంలో నిలచింది. ఏ అభివృద్ధి పనులు చేపట్టాలన్నా నిధులు ఉండాలి. మున్సిపాలిటీ పరిధిలో ప్రతి నెలా కొత్త కొత్త అభివృద్ధి పనులు ప్రారంభమౌతుంటాయి. కొన్ని పనులు కొనసాగుతుంటాయి. వీటిన్నింటి నిర్వహణ, జీతాలు, ఇతర కార్యక్రమాలకు సాధారణ నిధులే దిక్కు. మున్సిపాలిటి అత్యధిక శాతం ఆదాయం పన్నుల రూపేనే వస్తుంది. ఆ పన్నుల వసూలులో విఫలమైతే అన్ని రకాల సమస్యలు చుట్టుముడతాయి.

సరైన ప్రణాళికతో కార్యరంగంలోకి..

చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 25,140 ఎసేస్‌మెంట్లు ఉన్నాయి. గడిచిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.9.13 కోట్లు పన్నుల రూపేనా వసూలు కావాల్సి ఉంది. మార్చి 31 తేదీ నాటికి రూ.7,33,85,000 వసూలు చేశారు. ఇది 83 శాతానికి సమానం. గత ఏడాది కేవలం 56 శాతం ప్రగతి మాత్రమే సాధించారు. పన్నుల వసూలుకు చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవింద రావు ప్రత్యేక శ్రద్ధ కనపరిచారు. రెవెన్యూ ఆఫీసర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, పట్టణ పరిధిలోని 29 సచివాలయ అడ్మిన్లతో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఆర్థిక సంవత్సరం మార్చి 31తో ముగిస్తుంది. ఈ తేదీనే టార్గెట్‌గా నిర్దేశించుకొని అధికారులు కార్యరంగంలో దిగారు. నిరంత పర్యవేక్షణ, కమిషనర్ టీమ్ వర్క్ వసూళ్లపై సమీక్షా సమావేశాలు పన్నుల వసూళ్లలో నూతన రికార్డును సృష్టించాయి. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 31 నాటికి పూర్తి బకాయిలు చెల్లించిన వారికి వడ్డీ రాయితీ ప్రకటించటం కూడా కలిసొచ్చే అంశంగా చెప్పవచ్చు.

కోర్టు కేసులతో రెండు గ్రామాల్లో పన్నుల వసూలు జరగకపోయినా....

గత మున్సిపాలిటీ ఎన్నికలకు ముందు చిలకలూరిపేట పట్టణానికి సమీపంలోని గణపవరం,

పన్నుల వసూళ్లలో పేట మున్సిపాలిటికి జిల్లాలో రెండో స్థానం

మానుకొండవారిపాలెం, పసుమర్రు గ్రామాలు విలీనమయ్యాయి. మేజర్ పంచాయితీలుగా గణపవరం, పసుమర్రు గ్రామాల్లోని కొంతమంది వ్యక్తులు వీలినానికి వ్యతిరేకంగా కోర్టులను ఆశ్రయించటంతో రెండు చోట్ల పన్నులు వసూలు నిలిచిపోయాయి. అయితే చిన్న గ్రామం మనుకొండవారిపాలెంలో రూ.5.13 లక్షలు పన్ను రూపేనా వసూలు కావల్సి ఉండగా రూ.4.86 లక్షలు వసూలు చేయటం విశేషం. గణపవరం, పసుమర్రు పరిధిలో రూ.5.05 కోట్లు పన్నుల రూపేనా వసూలు కావాల్సి ఉంది. పన్నుల వసూలులో పురోగతి సాధించి కొత్త రికార్డు సృష్టించిన ఆర్వో మొహిద్దీన్, ఆర్ఐలు అబ్దుల్ ఖాదీర్, జి.శ్రీనివాసమూర్తిలతో పాటు 29 సచివాలయ అడ్మిన్లు, సిబ్బందిని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కమిషనర్ సీహెచ్ గోవిందరావు ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు.

సమిష్టి విజయం...
సీహెచ్ గోవిందరావు, కమిషనర్

సమిష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైంది. పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి సహకరించారు. పన్నుల వసూలు విషయంలో కృషి చేసిన ప్రతిఒక్కరికీ అభినందనలు.

ఉత్సాహంగా పది పరీక్షలు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో సోమవారం పదవతరగతి పబ్లిక్ పరీక్షలు ఉత్సాహంగా ప్రారంభమైనాయి. మండలంలో వి.రెడ్డిపాలెం ఏపి మోడల్ స్కూల్, వి.రెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగింది. ఆయా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు ఆటోలు, ఆర్టీసీ బస్సులలో వచ్చినారు. మొదటి రోజున పరీక్షలకు హాజరు అయిన విద్యార్థులు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ధైర్యం చెప్పి పంపారు. విద్యార్థులు తమ గ్రామాలలో గల ఆలయాల వద్దకు వెళ్లి స్వామివార్లకు పూజలు చేసి పరీక్షలకు వెళ్ళారు. పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు చేశారు. విద్యార్థులు అసౌకర్యానికి గురికాకుండా మంచినీటి, వైద్యసేవలను అందుబాటులో ఉంచారు. పరీక్షా కేంద్రాలను సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులైన మాచర్ల ఎంఇఓ నాగయ్య, తహశీల్దార్ జి.అంకారావు, ఎస్ఐ సురేష్‌లు తనిఖీ చేశారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గురజాల వారి కోర్టులో

E.A. 85/2022 in E.P 20/18 in O.S 265/13

బిట్వీన్ :
శానంపూడి సాంబశివారెడ్డి - పిటీషనర్/D.Hr
మరియు
బండి రామకృష్ణ మోహన రెడ్డి - రెస్పాండెంట్/J.Dr

To,
బండి రామకృష్ణ మోహన రెడ్డి, తండ్రి గోపిరెడ్డి, హిందూ, 60 సంవత్సరములు, వ్యాపారం, R/O. వెలంపల్లి గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు పిటిషన్ నందు మీకు నోటీసులు అందించుటకు శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు ఆర్డర్ వేసిననూ మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయుటకు ఆర్డర్ వేసినారు. కావున ది.11.04.2023 వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరుగారి ద్వారా గాని కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయని ఎడల మీ పరోక్షమందు పై నెంబరు పిటిషన్ తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయుడమైనది.

వాయిదా తేది. 11-4-2023.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

చల్లా రామిరెడ్డి, ఎస్ శ్యామలాదేవి
పిటీషనర్/డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాదులు
సెల్ : 9441409796.

దావా సమన్లు
మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం: 9/2021

బిట్వీన్:
దావా బావి - వాది
మరియు
లింగా పిచ్చమ్మ వగైరాలు - ప్రతివాదులు

టు,
3వ ప్రతివాది: లింగా అనూష, తండ్రి. లేటు. వెంకటేశ్వర్లు, నివాస డోర్ నెం:6-138, లింగా వారి బజారు, కొత్త పోతురాజు గుడి వద్ద, ముటుకూరు గ్రామము, దుర్గి మండలం, గుంటూరు జిల్లా, ప్రస్తుతం. పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:25-04-2023కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 25-04-2023

మందపాటి శ్రీనివాస రెడ్డి,
వాది తరపు అడ్వకేట్,
గురజాల, సెల్: 98660 49060

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.11/22 ఇన్ ఓ.ఎస్.216/2010

బిట్వీన్:
మునగలూరి @ మునగనూరి కోటేశ్వరరావు - డిహెచ్ఆర్
మరియు
దేవరశెట్టి పుల్లారావు - జెడిఆర్

అడ్రస్సు : దేవరశెట్టి పుల్లారావు, తండ్రి రామూర్తి, పండిటివారి పాలెం (పోస్టు), పిడుగురాళ్ళ మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు అమలులో జెడిఆర్‌పై వారంటు బాకీ రాబట్టుకొను నిమిత్తము దాఖలు చేయగా శ్రీకోర్టువారు జెడిఆర్‌నకు నోటీసులు పంపుటకు ఆర్డర్ వేసినారు. సదరు అమలు వాయిదా ది. 11-4-2023వ తేదీసకు అయి ఉన్నది. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 ని॥లకు స్వయంగాగాని, ప్లీడరుగారి ద్వారాగాని కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసియున్నది. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.

అచంట శ్రీనివాసరావు
డిహెచ్ఆర్ తరపు న్యాయవాది, గురజాల
సెల్: 9849031191

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి.నెం.1/2023

బిట్వీన్:
సింగం రామారావు - పిటిషనర్
మరియు
1. బానావత్ సైదులు నాయక్, 2. అల్లం రాములు, 3. రావిపాటి నర్సయ్య, 4. కాకుమాను కోటేశ్వరరావు, 5. గోళ్ళ శ్రీనివాసరావు, 6. మర్రి పెద్దసైదులు, 7. సిరసనగండ్ల గోవిందచారి, 8. గుండ సత్యనారాయణ, 9. తెలకపల్లి రమేష్, 10. వెదుల పెద తిరుపతయ్య, 11. తెలకపల్లి శివ, 12. వారణాసి రాజయ్య శాస్త్రి, 13. షేక్ జానమ్మ, 14. రావిపాటి సాంబశివరావు - రెస్పాండెంట్లు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై పిటీషనరు తనకు ఇన్‌సాల్‌మెంటుగా డిక్లేర్ చేయమని పై కోర్టులో పిటిషను దాఖలు చేసియున్నాడు. కావున తెలియజేయటమైనది.

గురజాల,
తేది:
కత్తి చలమరాజు,
పిటిషనరు తరపు న్యాయవాది,
గురజాల, సెల్: 9492707079

ప్రకటన
జిల్లా గ్రంథాలయ సంస్థ : : గుంటూరు

ఆర్.సి.నెం. 03-సి/2020, తేది.01-04-2023

ది.11-04-2023న మంగళవారం ఉదయం 11-30 గం॥లకు సత్తెనపల్లి శాఖా గ్రంథాలయ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్ నందు గల 03 షాపులను అద్దెకిచ్చుటకు సదరు గ్రంథాలయములో బహిరంగ వేలం నిర్వహించబడును. నిబంధనలు గ్రంథాలయ పనివేళలలో సత్తెనపల్లి శాఖా గ్రంథాలయాధికారిణి నుండి పొందవచ్చును. ఆసక్తి కలిగినవారు రు.25,000/-లు డిపాజిట్ చెల్లించి సదరు బహిరంగ వేలంలో పాల్గొనవలసినదిగా కోరటమైనది.

సం/- కందుల ఝాన్సీలక్ష్మి, కార్యదర్శి,
యఫ్ఎసి., జిల్లా గ్రంథాలయ సంస్థ, గుంటూరు

ప్రకటన
జిల్లా గ్రంథాలయ సంస్థ : : గుంటూరు

ఆర్.సి.నెం.42-సి/2022, తేది.01-04-2023

ది.12-04-2023న బుధవారం ఉదయం 12-30 గం॥లకు గురజాల శాఖా గ్రంథాలయ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌నందు గల 03 షాపులను అద్దెకిచ్చుటకు సదరు గ్రంథాలయములో బహిరంగ వేలం నిర్వహించబడును. నిబంధనలు గ్రంథాలయ పనివేళలలో గురజాల శాఖా గ్రంథాలయాధికారిణి నుండి పొందవచ్చును. ఆసక్తి కలిగినవారు రు.25,000/-లు డిపాజిట్ చెల్లించి సదరు బహిరంగ వేలంలో పాల్గొనవలసినదిగా కోరటమైనది.

సం/- కందుల ఝాన్సీలక్ష్మి, కార్యదర్శి,
యఫ్ఎసి., జిల్లా గ్రంథాలయ సంస్థ, గుంటూరు

విశాలాంధ్ర జిల్లా కార్యాలయం సందర్శించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - బాపట్ల : ఈ నెల 2వ తేదీన ప్రారంభించిన బాపట్ల జిల్లా విశాలాంధ్ర జిల్లా కార్యాలయాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జల్లి విల్సన్, జంగాల అజయ్‌బాబు సందర్శించి సిబ్బందికి అభినందనలు తెలిపారు.

పది విద్యార్థులకు గాదె అభినందనలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పది పరీక్షలు రాస్తున్న విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైసీపి సీనియర్ నాయ కులు గాదె మధు సూధన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పరీక్షలకు వెళ్ళే విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి వాహనదారులు సహయం చేయాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను పరీక్షాకేంద్రాలకు 30 నిమిషాలు ముందుగానే తీసుకురావాలని గాదె సూచించారు. ఈ పది రోజులు జాగ్రత్తలు పాటిస్తూ పరీక్షలపై శ్రద్ధ చూపాలన్నారు. అలాగే వేసవి తాగునీటి ఎద్దడి లేకుండా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

చిరు ధాన్యాలలో పోషకాలు మెండు

విశాలాంధ్ర - జె.పంగులూరు : చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహారంలో ఎన్నో రకాల పోషకాలు ఉంటాయని, అలాంటి ఆహారాన్ని తీసుకోవడం ద్వారా పిల్లలు, గర్భవతులు, బాలింతలు, ఆరోగ్యంగా ఉండవచ్చని ఐ.సి.డి.ఎస్. కొరిశపాడు ప్రాజెక్టు సి.డి.పి.ఓ. కృష్ణకుమారి అన్నారు. సోమవారం ముప్పవరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాగులు, కొర్రలు, సజ్జలు మొదలైన చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగమని, వీటితో తయారుచేసిన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని ఆమె చెప్పారు. చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు ఎలా తయారు చేసుకోవచ్చో అంగన్వాడీలకు, బాలింతలకు, గర్భవతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మావతి, పద్మజా, ఇందిరమ్మ, ముప్పవరం అంగన్వాడీ టీచర్లు శ్రీలక్ష్మి, సుధారాణి, ప్రసన్న కుమారి, శ్యామల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు

విశాలాంధ్ర - బాపట్ల : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. ఆదివారం రాత్రి జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 138పై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి గమ్యానికి వెళ్లే దారిలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మద్యం మత్తులో సాధారణ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. కేసులు నమోదు చేసిన వారిపై కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. జిల్లాలో ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీహెచ్చరించారు. బహిరంగంగా మద్యం సేవించే వారి సమాచారం తెలిసిన యడల వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ బాపట్ల హెల్ప్ లైన్ నెంబర్ 8333 813228 కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు.

చట్టపరిధిలో బాధితులకు న్యాయం చేస్తాం

విశాలాంధ్ర - బాపట్ల : విచారణ జరిపి చట్టపరిధిలో బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి 39 పిర్యాదులు వచ్చాయి. పిర్యాదుదారులతో మాట్లాడి విచారించి న్యాయం చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పైచట్ట ప్రకారం విచారణ జరిపి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్ , స్పందన సెల్ ఇన్స్పెక్టర్ మాల కొండయ్య పాల్గొన్నారు.

అద్దంకి వైసీపీలో వర్గ పోరు

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి వైసీపీలో వర్గపోరు రచ్చకెక్కాయి. నియోజ కవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్యను తొలగించి అద్దంకిలో వైసీపీని కాపాడాలంటూ సోమవారం తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయం ఎదుట అద్దంకి వైసీపీ అసమ్మతి వర్గ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న వైసీపీ అసమ్మతి నాయకులు మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పార్టీ కోసం పనిచేసిన స్వంత పార్టీ నాయకులను, కార్యకర్తలను వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. తెలుగుదేశం నుంచి వచ్చిన వారికి అండగా ఉంటూ పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీ కోసం కష్టపడ్డ వైసీపీ నాయకులను పలు విధాలుగా వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో వీచిన వైసీపీ ప్రభంజనంలో సైతం అద్దంకి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో తెలుగుదేశం పార్టీకి మెజారిటీ వచ్చిందని,ఇన్‌చార్జిని మార్చకపోతే అద్దంకిలో వైసీపీ భూస్థాపితం అవుతుందన్నారు. తాము గత మూడు సంవత్సరాల నుంచి ఇన్‌చార్జిని మార్చి పార్టీని కాపాడాలనా పార్టీ అధిష్టానం నాయకులకు పలు పర్యాయాలు విన్నవించుకున్నా పట్టించుకోక పోవడంతో గత్యంతరం లేక ఈరోజు ధర్నా చేయవలసి వచ్చిందని వైసీపీ అసమ్మతివర్గ నాయకులు తెలియజేశారు. వైసీపీ అసమ్మతి నాయకులు సింగరకొండ ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ కోట శ్రీనివాస కుమార్, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ జువ్వి రాము, కరణం సుబ్బయ్య, కుందుర్తి రాఘవరెడ్డి, జమ్మల మడక హనుమంతరావు, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

యద్దనపూడిలో ముగిసిన నాటక ప్రదర్శనలు

విశాలాంధ్ర-యద్దనపూడి : యద్దనపూడిలోని పుచ్చలపల్లి సుందరయ్య కళాప్రాంగణంలోని ఎంవీ చౌదరి కళావేదికపై సుందరయ్య నాటకోత్సవ కమిటీ గత మూడు రోజుల నుంచి నిర్వహిస్తున్న పుచ్చలపల్లి సుందరయ్య 20వ జాతీయ స్థాయి నాటకోత్సవాలు ఆదివారం ముగిశాయి. నిడుబ్రోలుకు చెందిన కాపలా, కొలకలూరుకు చెందిన ప్రేమతో నాన్న, కొప్పోలుకు చెందిన పక్కింటి మొగుడు నాటికలు ప్రదర్శించారు.

సీపీఐ పోరాటాలపై జిల్లా నాయకత్వానికి దిశానిర్దేశం

విశాలాంధ్ర - బాపట్ల : రానున్న రోజుల్లో ప్రజల పక్షాన చేపట్టే సీపీఐ పోరాటాలపై రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ జిల్లా నాయకత్వానికి దిశానిర్దేశం చేశారు. పట్టణంలోని పూర్ణ ప్యాలేస్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం సీపీఐ జిల్లా సమితి సమావేశం మేడా వెంకటరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ పాల్గొని కార్యకర్తలకు చేపట్టే భవిష్యత్తు కార్యక్రమాలను వివరించారు. ఏప్రిల్ 14వ తేదీ నుండి మే 15వ తేదీ వరకు జరిగే జాతీయ సమితి పిలుపులో భాగంగా మోడీ హటావో దేశ్‌కో బచావో అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలను పాదయాత్రల ద్వారా ప్రజలకు వివరించేందుకు రాష్ట్రంలో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో సంయుక్తంగా జిల్లాలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను నిరసిస్తూ మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశానికి బాపట్ల జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 5వ తేదీన సీపీఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే జగనన్న కాలనీల నిర్మాణాలకు రూ. 5 లక్షలు, టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని కోరుతూ మండల నియోజవకర్గ స్థాయిలో అన్నీ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశాలు జరపాలని నిర్ణయించారు. రైతాంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించేలా ప్రణాళిక చేయనున్నట్లు తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తవాలని కోరుతూ సమైక్య ఉద్యమాలు చేయాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టు నిధుల కోరకు కేంద్రప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి.నాగాంజనేయులు, సీపీఐ జిల్లా నాయకులు జేబీ శ్రీధర్, బత్తుల శామ్యూల్,తుమ్మల పూర్ణచంద్రశేఖర్, చిరమల ప్రకాష్‌బాబు,జి.బాలాజీ, షేక్ కరిముల్లా,బండారు శ్రీనివాసరావు, ధనలక్ష్మి తదితరులున్నారు.

ఆయాలకు, స్వీపర్లకు రూ.21 వేలు వేతనం ఇవ్వాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-బాపట్ల రూరల్ : ఆయాలకు, పారిశుధ్య కార్మికులకు నెలకు రూ.21 వేలు వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల శ్యామ్యూల్ తెలిపారు. పట్టణంలోని చీలురోడ్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ కలెక్టర్ విజయకృష్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్యామ్యూల్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్‌లో భాగంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న మరుగుదోడ్లు పరిశుభ్రంగా ఉంచడానికి ప్రభుత్వం ఆయాలను నియమించి రూ. 6 వేలు వేతనం ఇస్తుందన్నారు. వీరి శ్రమను తగ్గట్టుగా ప్రభుత్వ పారిశుధ్య కార్మికులుగా గుర్తించి పారిశుధ్య కార్మికులకు వర్తింపచేసే జీవోను విడుదల చేసి నెలకు రూ. 21 వేలు చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఔట్సోర్సింగ్ నందు కార్మికులుగా గుర్తించి కనీస వేతనం యూనిఫాం, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని ఏఐటీయూసీ కోరుతుందన్నారు. కోవిడ్ సమయంలో పెండింగ్‌లో ఉన్న పాత వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. 100 మంది కంటే పైన ఉన్న విద్యార్థులకు అదనంగా ఒక ఆయాను ఏర్పాటు చేయాలన్నారు. ఆయాలపై విద్యా కమిటీ ప్రమేయం ఉండ కుండా రాజకీయ వేధింపులు లేకుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆయాలకు స్వీపర్లకు ప్రత్యేకంగా రిటైర్మెంట్ అలవెన్సును కేంద్ర బడ్జెట్ కేటాయించి నెల నెల వేతనాలు సక్రమంగా వచ్చేలా ఆమోదం చేయాలన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. స్కూల్స్ మెర్జింగ్ ప్రక్రియలో తొలగించిన ఆయాలను మరొకచోట ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సుజాత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్కూల్స్ ఆయా, స్వీపర్లు యూనియన్ జిల్లా సమితి సభ్యులు ఆయాలు స్వీపర్లు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలు అందించటంలో జిల్లా 5వ స్థానం: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాగా ఏర్పడిన ఏడాది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజలకు సేవలందించడంలో బాపట్ల జిల్లా 5వ స్థానంలో నిలిచేలా అధికారులు చేసిన కృషిని కలెక్టరు విజయ కృష్ణన్ అభినందించారు. స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్‌ను వేడుకున్నారు. 90 అర్జీలు నమోదయ్యాయి. స్పందన అర్జీలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో ఆమె సమీక్షించారు.ప్రజలకు సేవలందించడంలో జిల్లా మిగిలిన అన్ని జిల్లాలతో పోటీపడుతోందని కలెక్టరు చెప్పారు. బాపట్ల జిల్లాగా రూపుదిద్దుకొని ఏడాది కాలం పూర్తయిందని ఆమె తెలిపారు. మౌళిక సదుపాయాలు లేకపోయినా అధికారులు చిత్తశుద్ధితో పనిచేశారని ప్రత్యేకంగా ప్రశంసించారు. లోపాలను అధిగమిస్తూ దిగువస్థానంలో ఉన్న జిల్లా ముందుకు సాగేలా అధికారులు నిరంతరం కృషిచేస్తున్నారని వివరించారు. నూతనంగా ఏర్పడిన జిల్లాలో పూర్తిస్థాయిలో వసరులు లేకపోయినప్పటికి అభివృద్ధి వైపు అడుగులు వేసేలా మీరందించిన సహకారం, ప్రోత్సాహం అభినందనీయమన్నారు. అన్నీ శాఖల అధికారులంతా సమన్వయంతో పనిచేయడంతోనే సత్ఫలితాలు వస్తున్నాయన్నారు.జిల్లాలో పరిపాలన సజావుగా సాగడానికి అధికారులంతా బాధ్యతతో వ్యవహరిస్తున్నారని ఆమె తెలిపారు. ముఖ్యంగా స్పందనలో వస్తున్న అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వడం సంతోషదాయకమన్నారు. సకాలంలో పరిష్కరించి ప్రజలలో సంతృప్తిస్థాయి పెంచారన్నారు. జగనన్నకు చెబుదాం పోర్టల్లో వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నారని ఆమె వివరించారు. అధికారులంతా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆమె సూచించారు.బాపట్ల జిల్లాను తమ సొంత జిల్లాగా భావిస్తూ అధికారులు నిరంతరం చేస్తున్న కృషిని జిల్లా సంయుక్త కలెక్టరు డా. కె.శ్రీనివాసులు అభినందించారు. ఏడాది కాలంలో ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికి సులభతరంగా పనిచేసేలా అవకాశాలు ఉండడం సంతోషదాయకమన్నారు. జిల్లా కలెక్టరు మార్గదర్శకాలు, సూచనలతో బాపట్ల జిల్లా మరింత వేగంగా పురోభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. అధికారుల సమన్వయ సహకారంతోనే రాష్ట్రంలో 5వ స్థానానికి బాపట్ల జిల్లా చేరిందని వివరించారు. అనంతరం జిల్లా అధికారులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి కె.లక్ష్మీశివజ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలో ఐదు పరీక్షా కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, పరీక్షల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకున్నారు.మండలంలోని నిజాంపట్నం జడ్పీహెచ్ఎస్ లో 251 కి 251మంది, నిజాంపట్నం బీసీ గురుకుల పాఠశాలలో 96 కి 95 మంది పరీక్షలు రాయగా ఒకరు గైర్హాజరయ్యారు, కూచినపూడి ఎస్పీఆర్ఆర్ హై స్కూల్ లో 51 కి 51 మంది, అడవులదీవి జడ్పీహెచ్ఎస్ లో 172 కి 170 మంది పరీక్షలు రాయగా ఇద్దరు గైర్హాజరయ్యారు, ముత్తుపల్లి జడ్పీహెచ్ఎస్ లో 117 కి 111 మంది పరీక్షలు రాయగా 6 గురు గైర్హాజరయ్యారని మొత్తం 687 కి 678 మంది పరీక్షలు రాయగా 9 మంది గైర్హాజరయ్యారని ఎంఈఓ కె.హరిబాబు తెలిపారు.ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిజాంపట్నం ఎస్ఐ ఎస్.రమేష్ పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.అలాగే పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య సిబ్బంది వైద్య సేవలను ఏర్పాటు చేశారు.మండలంలో పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాలను ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి సందర్శించి పర్యవేక్షించారు.

బీసీ సంక్షేమ సంఘం కమిటీల నియామకం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : బీసీ సంక్షేమ సంఘం మండల గ్రామ కమిటీలను సోమవారం నియమించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఆదేశాల మేరకు బిసి సంక్షేమ సంఘం బలోపేతమే ధ్యేమంగా మండల గ్రామ కమిటీలను నియమించినట్లు వేమూరు నియోజకవర్గ అధ్యక్షులు మురాల వాసుదేవ తెలిపారు. భట్టిప్రోలు మండల కమిటీ అధ్యక్షులుగా ఐలవరం గ్రామానికి చెందిన యశోదకృష్ణ, గౌరవాధ్యక్షులుగా అనగాని ఏడుకొండలు, ఉపాధ్యక్షులుగా కటకం కుమారస్వామి, కార్యదర్శిగా వల్లయూడి నాగేశ్వరరావులను నియమించారు. భట్టిప్రోలు గ్రామ కమిటి అధ్యక్షులుగా యార్లగడ్డ పాండురంగారావు, గౌరవాధ్యక్షులుగా ఆదిన బసవపున్నయ్య, ఐలవరం గ్రామ కమిటి అధ్యక్షులుగా చిలుకోటి నాగ ప్రసాద్, గౌరవాధ్యక్షులుగా తాతా కెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా బెల్లంకొండ సుబ్బారావులను నియమించారు.

పిడుగుపడి రైతు మృతి

విశాలాంధ్ర-రెంటచింతల: మండలంలోని జెట్టిపాలెంలో సోమవారం సాయంత్రం పిడుగుపడి ఓ రైతు మృతిచెందాడు. రెవిన్యూ అధికారుల కథనం ప్రకారం ఘటనా వివరాలిలా ఉన్నాయి. వర్షపు చినుకులు పడటంతో శీలం లక్ష్మయ్య (55) కల్లంలో ఆరబోసిన మిర్చిపై పట్టాలు కప్పేందుకు వెళ్లాడు. పట్ట కప్పుతుండగా పిడుగు పడి, క్షణాలలో మృతి చెందాడు. లక్ష్మయ్యకు భార్య మంగమ్మ, ఇద్దరు కుమారులు బాలకృష్ణ, నాగశ్రీను, కుమార్తె పద్మావతి సంతానంగా ఉన్నారు. అప్పుడే ఇంటినుండి వెళ్లిన లక్ష్మయ్య క్షణాలలో మృత్యుబాట పట్టటంతో కుటుంబీకులు శోకసంద్రంలో మునిగిపోయారు.

పరీక్షలకు పటిష్ట బందోబస్తు

విశాలాంధ్ర - చీరాల : పదవ తరగతి పరీక్షలలో అక్రమాలకు పాల్పడితే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. సోమవారం చీరాల పట్టణంలో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న భాష్యం,శ్రీ చైతన్య,ఎన్ ఆర్ అండ్ పిఎం మున్సిపల్ హైస్కూల్‌లను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్, స్మార్ట్ వాచ్,ఐపాడ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, పరీక్షా కేంద్రాల పరిసరాలలో కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర వ్యక్తులు ఉండకుండా చూడాలని పోలీసు అధికారులు సిబ్బందిని ఆదేశించారు.పరీక్ష జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకుని, పరీక్షల సమయంలో విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం నుండి ఏప్రిల్ 18వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని, జిల్లాలో మొత్తం 103 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని,పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నదని, ఎవరిని గుంపులు గుంపులుగా ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పరీక్ష కేంద్రాల దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు,నెట్ సెంటర్ లు మూసి వేయించడం జరిగిందని,విద్యార్థులు, ఇన్విజిలేటర్ లు, పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బంది, ఇతర అధికారులు పరీక్షా కేంద్రాలలోకి ఎలాంటి స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్,ఐపాడ్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు తీసుకు వెళ్లకుండా పకడ్బందీగా తనిఖీలు చేసిన అనంతరం పరీక్షా కేంద్రాలలోకి అనుమతిస్తున్నామన్నారు. పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా,ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్టమైన భద్రత చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పి పి శ్రీకాంత్,చీరాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషను ఇన్స్పెక్టర్ వి మల్లికార్జునరావు,ఎస్పి ఇన్స్పెక్టర్ ఏ శ్రీనివాస్, ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఆసరా చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం ఉదయం 11 గంటలకువైయస్సార్ ఆసరా మూడో విడత చెక్కులు పంపిణీ చేయనున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ చింతల పేరయ్య వెలుగు ఏపిఎం సురేంద్రబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని మొత్తం 1097 స్వయం సహాయక గ్రూపులకు 8.15 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య హాజరవుతారన్నారు.మండలంలోని స్వయం సహాయక గ్రూపులలోని మహిళలు అందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

ఈర్ల గంగమ్మ తిరునాళ్లకు భారీ ఏర్పాట్లు

విశాలాంధ్ర - బల్లికురవ : భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్న ఈర్ల గంగమ్మ వార్షిక తిరుణాల ఈ నెల 6వ తేదీన నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు,గ్రామ ప్రజలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఈర్లకొండ వద్ద వెలసిన ఈర్ల గంగమ్మకు ప్రతి ఏటా చైత్ర శుద్ధ పౌర్ణమి రోజున నక్కబొక్కలపాడు గ్రామంతో పాటు బల్లికురవ, గుంటుపల్లి, కొత్తపాలెం, చెన్నుపల్లి, కొండాయపాలెం, మల్లయ్యపాలెం గ్రామాలలోని భక్తులు ఈర్ల కొండ వద్ద గ్రానైట్ వ్యాపారస్తులు ఘనంగా నిర్వహిస్తారు. అమ్మవారిని నమ్ముకున వారికి కోరిన కోరికలు తీరుస్తుందని భక్తులకు అపారమైన నమ్మకం దీంతో ప్రతి ఆదివారం రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటూ ఉంటారు. నక్కబొక్కలుపాడు గ్రామస్తులు ఆలయాన్ని పర్యవేక్షిస్తూ ఆలయ అభివృద్ధికి కమిటీ ఏర్పాటు చేసి అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుంటారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా 10 విద్యుత్ ప్రభలు, మొక్కుబడి ప్రభలు,పాట కచేరీలు,పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించేందుకు భారీగా ఏర్పాటు చేస్తున్నారు. నక్కబొక్కలపాడు, బల్లికురవ, మల్లయ్యపాలెం గ్రామాలకి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ,తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు పోటాపోటీన విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేయనున్నారు.వర్షాలు పడ్డప్పుడు దేవాలయానికి వెళ్లాలంటే భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల నక్కబొక్కలపాడు గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల బులిరామయ్య 20 లక్షల రూపాయల మండల నిధులు నుంచి ఆర్అండ్బి రహదారి నుండి దేవాలయం వరకు సుమారు 450 మీటర్లు సిమెంట్ రోడ్డు నిర్మించడంతో పలు గ్రామాల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నాలుగు రోజుల క్రితం నక్కబొక్కలపాడు గ్రామానికి చెందినవారు వీర్ల గంగమ్మ గుడి వద్ద సంవత్సరం పాటు పూజ కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వహించిన బహిరంగ వేలంలో చల్లగుండ్ల శ్రీనివాసరావు ఐదు లక్షల ఒక వెయ్యికి పాట పాడి కైవసం చేసుకున్నాడు.6వ తేదీ ఈర్ల గంగమ్మ తిరుణాల పురస్కరించుకొని సోమవారం మార్టూరు సిఐ ఫిరోజ్ ఈర్ల గంగమ్మ గుడి వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభలు ఏర్పాటు చేయు స్థలాలను ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ఉండేందుకు వాహనాలు ఏర్పాటుకు పార్కింగ్ తదితర వివరాలను ఎస్సై వేమనను అడిగి తెలుసుకున్నారు.తిరుణాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.తిరుణాల ప్రశాంతంగా జరుపుకునేందుకు గ్రామస్తులు రాజకీయ పార్టీ నాయకులు ప్రతి ఒక్కరు సహకారం అందించాలన్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

రాష్ట్రాన్ని మోదీకి తాకట్టు పెట్టారు: కాంగ్రెస్

విశాలాంధ్ర బాపట్ల టౌన్ : రాష్ట్రాన్ని మోదీకి తాకట్టు పెట్టి పబ్బం గడుపుకుంటున్న రాష్ట్ర అధికార,ప్రతిపక్ష పార్టీల పనితీరుపై జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గంటా అంజిబాబు విమర్శించారు. సోమవారం తన నివాసంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దేనేపూడి దేవరాజ్ నేతృత్వంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టి అధినేత రాహుల్ గాంధి చేసిన వ్యాఖలకు రెండేళ్ళు లోక్‌సభ సభ్యత్వం రద్దు చేయడం దుర్మారపు చర్యగా అన్నారు. అవినీతిలో కురుకుపోయిన రాష్ట్ర అధికార, ప్రతిపక్ష పార్టీలు నాయకుల కుటుంబాల కాపాడుకోవడానికి ప్రధాని మోదీకి ప్రభుత్వాలను తాకట్టు పెట్టడం సిగ్గుచేటన్నారు. బాపట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలను తొలగించడంపై జిల్లా ఉన్నతాధికారులకు ఇప్పటికే కాంగ్రెస్ ఫిర్యాదు చేసిన విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులు గమనించాలని ఆయన తెలియజేశారు. దేనేపూడి రవిబాబు, చింతా బాబురావు, బక్కా రోశయ్య, యస్.వి.ఆర్ కుమార్, శీలం సాగర్, దండు రేణుకా, కట్టా లాజర్, అంద్రాజు రవి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకా వేయించాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పక వేయించాలని కూచినపూడి పశువైద్యాధికారి డాక్టర్ హేమప్రియా తెలియజేశారు. సోమవారం ఆమె మాట్లాడుతూ పశువులకు ఈ వ్యాధి సోకకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఫిబ్రవరి, మార్చి, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో పశువులకు ఈ వ్యాధి సోకుతుందని తెలిపారు. వ్యాధి సోకినప్పుడు పశువులకు అధిక జ్వరం, గిట్టల మధ్య పుళ్లు, సొంగ పడటం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. పాడి పశువులలో పాల దిగుబడి తగ్గి రైతులకు నష్టం వాటిల్లుతుందని చెప్పారు. వ్యాధి బారిన పడకుండా ప్రభుత్వం ఉచితంగా వ్యాక్సిన్ అందిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క పశువుకు ముందస్తుగా వ్యాక్సిన్ వేయించడం వలన వ్యాధి సోకకుండా అడ్డుకోవచ్చున్నారు. మార్చి 25 నుంచి ఏప్రిల్ 25 వరకు ఇంటింటికీ వెళ్ళి వ్యాక్సిన్ ప్రక్రియ నిర్వహిస్తున్నామన్నారు. పశుపషకులు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా ముందస్తు టీకాలు వేయించాలని ఆమె సూచించారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించగా గంట ముందుగానే పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించారు.పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.మండలంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.అందులో పిట్టలవానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 128 మందికి 127 పరీక్షలు రాయగా ఒకరు గైర్హాజరయ్యారు, మంతెనవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 148 కి 148 మంది, చందోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 117 కి 117 మంది పరీక్షలకు హాజరయ్యారని ఎంఈఓ ఉయ్యూరు వెంకటేశ్వరరావు తెలిపారు.ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చందోలు ఎస్ఐ ఎస్.రాజశేఖర్ గట్టి బందోబస్తును ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

చీరాల : మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొత్తం 1639 మంది విద్యార్థులకు గాను1632 మంది హాజరయ్యారు.ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు.పరీక్షా కేంద్రాలను తహసీల్దార్ జీవిగుంట ప్రభాకర్, మండల అభివృద్ధి అధికారి నేతాజీ,మునిసిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి సందర్శించారు.అన్ని పరీక్ష కేంద్రాలలో స్పాట్ ఆఫీసర్లను ఏర్పాటు చేశారు.ఫ్లయింగ్ స్క్వాడ్ గా నియమించిన కోటేశ్వరరావు పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరుగుతున్నాయని పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

బల్లికురవ : మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. మొత్తం మూడు పరీక్ష కేంద్రాలలో 514 మంది విద్యార్థులకు గాను

504 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ వీరరాఘవయ్య తెలిపారు.బల్లికురవలో 5 గురు కేజీబీవీలో ఒకరు వైదెన లో నలుగురు పరీక్షలకు హాజరు కానట్లు తెలిపారు.బల్లికురవ జిల్లా పరిషత్ హై స్కూల్ లోని పరీక్ష కేంద్రాన్ని ఎంపీడీవో సిహెచ్ కృష్ణ,సిఐ ఫిరోజ్,ఎస్సై వేమన పరిశీలించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద అత్యంత కట్టుదిట్టంగా పోలీస్ లు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

పంగులూరులో : 10వ తరగతి పరీక్షల తొలిరోజైన సోమవారం పంగులూరు మండలంలో ప్రశాంతంగా జరిగాయి. పంగులూరు, అలవలపాడు, చందలూరు, హైస్కూల్ నూరుశాతం హాజరైయ్యారు. ముప్పవరం, కొండమంజులూరు విద్యార్థులు 154 మంది హాజరు కావలసి ఉండగా, ఒకరు గైర్హాజరయ్యారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి నీరు, మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు

భట్టిప్రోలు : మండలంలోని పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతగా ప్రారంభమయ్యాయి. మండల విద్యాశాఖ అధికారి పి.లాజర్ మాట్లా డుతూ

మండలంలోని 5 పరీక్షా కేంద్రాలలో 679 మంది విద్యార్థులకు గాను 670 మంది విద్యార్థులు హజరయ్యారన్నారు. స్థానిక తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో 4, వెల్లటూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1, ఐలవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1, పల్లెకోన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 3 చొప్పున విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆయన చెప్పారు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు వ్రాసుకునేలా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండలంలోని పలు పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ లాజర్ తెలిపారు. మేమూరు సిఐ వెంకటేశ్వరరావు పరీక్షా కేంద్రాలను పరిశీలించి ఎస్ఐ చంద్రశేఖర్‌కు పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించాలని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.